# బైబిలులోని విభిన్న రకముల సాహిత్యముల వాక్యభాగములను వ్యాఖ్యానించడము

లేఖనాలలోని ఏదైనా వాక్యభాగాన్ని వ్యాఖ్యానించేటప్పుడు, దాని అర్థాన్ని దాని "దీర్ఘ నేపథ్యంలో" గ్రహించాలి. ఆ వాక్యభాగం ఏ సాహిత్య రకమునకు చెందియున్నదన్న విషయం దాని "దీర్ఘ నేపథ్యంలో" ఒక భాగము. బైబిల్లో విభిన్న రకాల సాహిత్యం కనబడుతుంది (ఇందులోని పట్టికను చూడండి), *ఆ విభిన్న రకముల సాహిత్యం విభిన్న రకాలుగా వ్యాఖ్యానించబడాలి.* ఉదాహరణకు, మనం ధర్మశాస్త్ర గ్రంథములను వ్యాఖ్యానించినట్లు కీర్తనల గ్రంథమును కూడ వ్యాఖ్యానించ సాధ్యం కాదు.

ఈ కారణంచేత, పాత మరియు క్రొత్త నిబంధనలలో కనబడే సాహిత్య శైలిని మనం అర్థంచేసుకోవాలి. బైబిలులోని విభిన్న రకాల సాహిత్య శైలిని అర్థం చేసుకోవడం ద్వారా వాటి సంబంధిత "నియమాలను" మనం గ్రహించవచ్చు. ఉదాహరణకు, చారిత్రక సంబంధిత వాక్యాన్ని వ్యాఖ్యానించుటకు ఉండే "నియమాలు" ప్రవచనాత్మక వాక్యం యొక్క వ్యాఖ్యాన నియమాలకు భిన్నంగా ఉంటాయి.

ఈ పాఠంలో బైబిల్లో కనబడే దానిమీద ఎనిమిది రకాల సాహిత్యాన్ని మరియు వాటి వ్యాఖ్యానమునకు కొన్ని సూచనలను మనం చూస్తాము. ఇందులోని సమాచారం విస్తారంగా ఉన్నాగాని, ఈ అధ్యయనం ఉపయుక్తంగా ఉంటుంది. బైబిలులోని విభిన్న భాగములు గురించిన అవగాహన బైబిలులోని ప్రతి పుస్తకంలోని ప్రతి వాక్య భాగమును అర్థంచేసుకునేందుకు మరియు ఆయా పుస్తకముల పూర్వచరిత్రను గ్రహించేందుకు ఉపయోగపడుతుంది. అలాగే భవిష్యత్తులో నిర్దిష్ట వాక్యభాగమును వ్యాఖ్యానించేందుకు ఇది ఉపయుక్తంగా ఉంటుంది.

**పాత నిబంధన విభజనలు**

| ధర్మశాస్త్రం (5) | చరిత్ర (12) | పద్య భాగం (5) | ప్రవచనాత్మకం (17) | |
|---|---|---|---|---|
| ఆదికాండము | యెహోషువ | యోబు | యెషయా | యోనా |
| నిర్గమకాండము | న్యాయాధిపతులు | కీర్తన | యిర్మీయా | మీకా |
| లేవీయకాండము | రూతు | సామెతలు | విలాప | నహూము |
| సంఖ్యాకాండము | 1, 2 సమూయేలు | ప్రసంగి | యెహెజ్కేలు | హబక్కూకు |
| ద్వితీయోపదేశకాండము | 1, 2 రాజులు | పరమగీతములు | దానియేలు | జెఫన్యా |
| | 1, 2 దినవృ. | | హోషేయ | హగ్గయి |
| | ఎజ్రా | | యోవేలు | జెకర్యా |
| | నెహెమ్యా | | ఆమోసు | మలాకీ |
| | ఎస్తేరు | | ఓబద్యా | |

### క్రొత్త నిబంధన విభజనలు

| జీవిత చరిత్రలు (4) | చరిత్ర (1) | పత్రికలు (21) | | ప్రవచనం (1) |
|---|---|---|---|---|
| మత్తయి | అపొస్తలుల కార్యములు | రోమా. | తీతు | ప్రకటన గ్రంథము |
| మార్కు | | 1, 2 కొరింథీ | ఫిలేమోను. | |
| లూకా | | గలతీ. | హెబ్రీ. | |
| యోహాను | | ఎఫెసీ. | యాకోబు | |
| | | ఫిలిప్పీ. | 1, 2 పేతురు | |
| | | కొలస్సీ. | 1, 2, 3 యోహాను | |
| | | 1, 2 థెస్స. | యూదాఊ | |
| | | 1, 2 తిమోతి | | |